సమాచార విభాగం, కేంద్రీయ కార్యాలయము
ఎస్. బి. ఎస్ మార్గ్, ముంబాయి-400001
ఫోన్: 91 22 2266 0502/ ఫ్యాక్స్: 91 22 2266 0358

భారతీయ రిజర్వు బ్యాంకు
RESERVE BANK OF INDIA
www.rbi.org.in

మార్చి 20, 2019

## మహిళా వికాస్ సహకార బ్యాంక్ లిమిటెడ్, అహ్మదాబాద్ (గుజరాత్) - (షెడ్యూల్ లో లేని యుసిబి) - జరిమానా విధించబడినది

బ్యాంకింగ్ నియంత్రణ చట్టం, 1949 (సహకార సంఘాలకు వర్తించే విధంగా) సెక్షన్ 46(4) తో కలిపి, సెక్షన్ 47A(1)(c) లోని అధికారాలను వినియోగించుకొని, అసురక్షిత రుణాల పరిమితి, డైరెక్టర్ మరియు వారికి సంబంధించిన బంధువులకు, సంస్థలకు రుణాలు మరియు 'మీ వినియోగదారుని తెలుసుకోండి' (KYC)/ఎఎంఎల్ (AML) మార్గదర్శకాలు మొదలగు అంశాలపై భారతీయ రిజర్వు బ్యాంకు యొక్క సూచనలు/మార్గదర్శకాలు ఉల్లంఘించినందుకు, మహిళా వికాస్ సహకార బ్యాంక్ లిమిటెడ్, అహ్మదాబాద్ (గుజరాత్) పై, భారతీయ రిజర్వు బ్యాంకు ₹ 10,00,000/- (పది లక్షల రూపాయలు మాత్రమే) జరిమానా విధించింది.

భారతీయ రిజర్వు బ్యాంకు జారీచేసిన షో-కాజ్ నోటీసుకు ప్రతిస్పందనగా బ్యాంక్ ఒక లిఖిత పూర్వక సమాధానాన్ని మరియు అహ్మదాబాద్ లోని రిజర్వ్ బ్యాంక్ వరిష్ఠ అధికారుల కమిటీకి వ్యక్తిగత సమర్పణలు చేసింది. కేసులోని వాస్తవాలను, బ్యాంక్ ప్రత్యుత్తరం మరియు వ్యక్తిగత విచారణ లోని అంశాలను పరిశీలించిన తరువాత, ఈ విషయంలో బ్యాంకు యొక్క ఉల్లంఘన వాస్తవమని మరియు జరీమానా విధించదగినదిగా భారతీయ రిజర్వు బ్యాంకు నిర్ధారణకు వచ్చింది.

**అజిత్ ప్రసాద్**
అసిస్టెంట్ అడ్వైజర్

**పత్రికా ప్రకటన సంఖ్య : 2018-2019/2249**